క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

దుమ్ముగూడెం: 2023–24 విద్యా సంవత్సరానికి గాను ఏకలవ్య గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని లక్ష్మీనగరం గురుకుల పాఠశాల హెచ్ఎం పూనెం వీరస్వామి బుధవారం ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 60 సీట్లు (బాలురు 30, బాలికలు30) ఉన్నాయని, దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని, దరఖాస్తుల స్వీకరణ చవరి తేదీ ఏప్రిల్ 20 వరకు ఉందని, మే 7వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని వివరించారు.

ఆయిల్ ట్యాంకర్ బోల్తా

బూర్గంపాడు: మండలంలోని మణుగూరు క్రాస్ రోడ్ సమీపంలో బుధవారం తెల్లవారుజామున ఓ ఆయిల్ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. హైదరాబాద్ నుంచి ఒడిశా రాష్ట్రానికి వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ క్రాస్‌రోడ్ వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకుపోయి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు గాయాలు కావటంతో స్థానికులు అతడిని భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న భద్రాచలం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, బూర్గంపాడు పోలీసులు అక్కడకు చేరుకుని ట్యాంకర్ నుంచి ఆయిల్ లీక్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

కల్వర్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

ములకలపల్లి: మద్యం మత్తులో కల్వర్టు పైనుంచి పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మంగలిగుట్ట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని మంగలిగుట్ట గ్రామానికి చెందిన కోండ్రు చిరుమప్ప (59) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. చిరుమప్పకు ఇద్దరు కూతుర్లు, ముగ్గురు కొడుకులున్నారు. చిరుమప్ప భార్య ఆరు నెలల కిందట చనిపోగా, అప్పటి నుంచి అతిగా మద్యం సేవిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం గ్రామ సమీపంలోని కల్వర్టుపై కూర్చున్న చిరుమప్ప మద్యం మత్తులో ప్రమాదవశాత్తూ కింద పడిపోయాడు. తలకు బలమైన గాయాలయ్యాయి. 108 వాహనంలో కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుని కొడుకు కోండ్రు మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ లక్ష్మణ్ తెలిపారు.

కౌన్సెలింగ్ నిర్వహించాలి

మణుగూరురూరల్: ఈపీ టెక్నీషియన్లకు బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించాలని సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి వి.వెంకటరత్నం డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 నుంచి అనేక మంది ఈపీ ఫిట్టర్లు, ఎలక్ట్రీషియన్లకు కౌన్సెలింగ్ లేకపోవడంతో పోస్టింగులు తీసుకుని ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత జూన్‌లో వారి నుంచి దరఖాస్తులు తీసుకున్న యాజమాన్యం ఇప్పటికీ కౌన్సెలింగ్ నిర్వహించకపోవడం దారుణమన్నారు. సమావేశంలో ఈశ్వర్‌రావు, రామ్మూర్తి, లక్ష్మణ్‌రావు, విల్సన్ రాజు, ప్రభాకర్‌రావు, శంకర్, సత్యనారాయణ, రమేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉదయ్ వైద్యశాలల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రోగులను పరిక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉదయ్, రేసు లక్ష్మి, తెల్లం సీతమ్మ, రాజమ్మ, యలమంచి రవికుమార్, కణితి రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఇదే అదునుగా దోపిడీ

- భద్రాద్రికి పెరుగుతున్న భక్తుల రాక
- ఏది కొన్నా బస్టాండ్‌లో అదనపు వసూళ్లు
- అయినా పట్టించుకోని అధికారులు

భద్రాచలంటౌన్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం బస్టాండ్‌లో వ్యాపారులు ప్రతీ వస్తువు కొనుగోలుపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. బస్టాండ్‌లోని షాపుల్లో ఎమ్మార్పీకే వస్తువులు విక్రయించాలనే నిబంధనలున్నా అధిక ధరలతో ప్రయాణికులను దోచేస్తున్నారు. ఇటు తెలంగాణ – అటు ఏపీ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కావడంతో భద్రాచలం బస్టాండ్ నిత్యం రద్దీగా ఉంటుంది. ప్రస్తుతం భద్రాద్రి రామయ్య కల్యాణోత్సవం ఉండడంతో రద్దీ మరింత పెరిగింది. ఇదే అదునుగా బస్టాండ్‌లోని షాపుల వ్యాపారులు ప్రతీ కొనుగోలుపై అధికంగా తీసుకుంటున్నారు. మినరల్ వాటర్ బాటిల్, కూల్‌డ్రింక్స్, చిప్స్ ఇలా ఏది కొన్నా రూ.5 నుంచి రూ.10 వరకు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. ఇక్కడి షాపులు 24 గంటలూ తెరిచే ఉండడంతో రాత్రి సమయాల్లో ధరలు మరింత పెంచుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇదేమిటని ఎవరైనా ప్రశ్నిస్తే షాపులకు రూ.వేలల్లో అద్దె చెల్లిస్తున్నాం.. ధర పెంచకపోతే తమకు గిట్టుబాటు కాదు.. అని బహిరంగంగానే చెబుతున్నారు. ఈ విషయమై ప్రయాణికులు ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే నామమాత్రపు తనిఖీలతో చేతులు దులుపుకున్నారనే విమర్శలు ఉన్నాయి.

భక్తులే టార్గెట్‌గా వ్యాపారం

భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చే సామాన్య భక్తులు ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లోనే వస్తారు. వీరు బస్టాండ్‌కు చేరుకుని అక్కడి నుంచి రామయ్య దర్శనానికి వెళ్లే క్రమంలో కూల్‌డ్రింక్స్, వాటర్ బాటిళ్లు, తినుబండారాలు ఇలా ఏది కొన్నా అదనంగా చెల్లించాల్సి వస్తోంది. బయటకు వెళ్లలేక.. సమయం లేక తప్పక కొనుగోలు చేస్తారనే భావనతో వ్యాపారులు తెగిస్తున్నారని తెలుస్తోంది.

పండగ వేళ మరింత పెరిగే అవకాశం

భద్రాద్రి రామయ్య కల్యాణోత్సవం గురువారం జరగనుంది. అలాగే, శుక్రవారం పుష్కర మహాపట్టాభిషేకం నిర్వహించనుండగా లక్ష మందికి పైగా భక్తులు వస్తారని అంచనా. ఇందులో ఎక్కువ మంది ఆర్టీసీ బస్సుల్లో వస్తారు. ఈ క్రమంలో ఆర్టీసీ బస్టాండ్‌లో భక్తుల రద్దీ భారీగా పెరుగుతుంది. ఎండలు రోజురోజుకూ పెరుగుతుండటంతో వాటర్ బాటిళ్లు, కూల్‌డ్రింక్స్ విక్రయాలు జోరుగా సాగుతాయి. దీంతో ఇప్పటికే అడ్డగోలు ధరలు తీసుకుంటున్న వ్యాపారులు భక్తుల రద్దీకి అనుగుణంగా ధరలు మరింత పెంచే అవకాశం ఉన్నందున.. అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరతున్నారు. కాగా, గతంలో కూడా ఫిర్యాదు చేస్తే అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేసి కొద్దోగొప్పో జరిమానా విధించడం.. ఆ తర్వాత వదిలేయడం సర్వసాధారణంగా మారింది. అలాకాకుండా ఈసారైనా వ్యాపార సంస్థలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌లోని దుకాణాలు

మా దృష్టికి వచ్చింది.. చర్యలు తీసుకుంటాం



బస్టాండ్‌లోని షాపుల్లో అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. గతంలో కొందరికి జరిమానా విధించాం. మళ్లీ నిఘా ఏర్పాటు చేసి అధిక ధరలు వసూలు చేస్తున్న వారి షాపుల అగ్రిమెంట్ రద్దుకు సిఫారసు చేస్తాం. ప్రస్తుతం పండుగ సమయంలో విస్తృత తనిఖీలు చేపడుతాం.

–బి.రామారావు, భద్రాచలం ఆర్టీసీ డీఎం

పండు ఈగ నివారణపై అవగాహన

అశ్వారావుపేటరూరల్: మామిడి సాగులో పండు ఈగ యాజమాన్యం, పాటించాల్సిన జాగ్రత్తలపై బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో గిరిజన తెగల ఉప ప్రణాళిక–2023లో భాగంగా క్షేత్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్ మామిడి తోటల్లో పండు ఈగ వల్ల కలిగే నష్టాలు, నివారణ చర్యలు, సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. అనంతరం మండలంలోని పండువారిగూడెం, దిబ్బగూడెం, మల్లాయిగూడెం, పేరాయిగూడెం గ్రామాలకు చెందిన 20 మంది రైతులకు లింగాకర్షక బుట్టలు, వేప నూనె పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ పావని, డాక్టర్ వి.వెంకన్న, డాక్టర్ ఐవీఎస్ రెడ్డి, డాక్టర్ గోపాలకృష్ణమూర్తి, డాక్టర్ సిద్ధప్ప, డాక్టర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

విద్యార్థులపై చిందులుతొక్కిన ఎస్ఎంసీ చైర్మన్

రోదిస్తూ వీడ్కోలు సభ నుంచి వెళ్లిపోయిన విద్యార్థులు

చర్ల: టెన్త్ విద్యార్థుల వీడ్కోలు సభలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ విద్యార్థులపై చిందులు తొక్కారు. తల్లిదండ్రులను సభకు తీసుకురాలేదని వీడ్కోలు సభ సాక్షిగా విద్యార్థుల పట్ల ఇష్టానుసారంగా మాట్లాడడంతో సభ నుంచి టెన్త్ విద్యార్థులు ఏడ్చుకుంటూ ఇళ్లకు వెళ్లిపోయారు. ఈ ఘటన చర్ల మండలంలోని కుదునూరులో బుధవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. ఏప్రిల్ 3 నుంచి జరిగే పబ్లిక్ పరీక్షలకు పదో తరగతి విద్యార్థులు సిద్ధమవుతున్నారు. విద్యార్థులకు వీడ్కోలు పలికి, ఆల్ ది బెస్ట్ చెప్పేందుకు మండలంలోని కుదునూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెచ్ఎం ఏవీ రామారావు అధ్యక్షతన వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. పదో తరగతి విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను కూడా ఆహ్వానించారు. అయితే పల్లెటూరు కావడం, అంతా వ్యవసాయ కూలీలు కావడం, వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతుండడంతో టెన్త్ విద్యార్థులలో కొందరి తల్లిదండ్రులు ఈ వీడ్కోలు సభకు హాజరుకాలేదు. ఈ క్రమంలో యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రసంగిస్తూ టెన్త్ విద్యార్థులపై చిందులు తొక్కారు. తల్లిదండ్రులు లేకుండా మీరెందుకొచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో టెన్త్ విద్యార్థులలో కొందరు ఏడ్చుకుంటూ ఇళ్లకు వెళ్లిపోయారు. దీంతో ఒక విద్యార్థిని తండ్రి హైస్కూల్‌కు వెళ్లి ఎస్ఎంసీ చైర్మన్‌ను నిలదీశారు. తరువాత హెచ్ఎం, ఉపాధ్యాయులు సముదాయించడంతో వీడ్కోలు సభ కొనసాగింది. కాగా, ఎస్ఎంసీ చైర్మన్ మాట్లాడిన తీరుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

సమస్యలు పరిష్కరించాలి

మణుగూరురూరల్: మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌పీఈయూ–1535 నాయకులు జెన్‌కో యాజమాన్యానికి, బీటీపీఎస్ సీఈ బిచ్చన్నకు విజ్ఞప్తి చేశారు. తొలుత యూనియన్ నాయకులు బుధవారం బీటీపీఎస్ సీఈ బిచ్చన్నను సన్మానించారు. వి.ప్రసాద్, రాజమనోహర్, రాజు, వెంకటేశ్వర్లు, పుల్లారావు, రత్నాకర్, రామచందర్, రమణ, అనిల్, రవి, సునీత, శివకుమారి, రమ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనానికి తరలిరండి

చండ్రుగొండ: ఏప్రిల్ 2వ తేదీన అయన్నపాలెం గ్రామంలో నిర్వహించతలపెట్టిన బీఆర్‌ఎస్ మండల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దార వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఈ సమ్మేళనంలో పాల్గొంటారని చెప్పారు.

పీకేఓసీ-2లో పర్యటన

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియాలోని పీకేఓసీ–2ను బుధవారం ఏరియా గుర్తింపు సంఘం నేత వి.ప్రభాకర్‌రావు సందర్శించారు. కార్మికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్, సీహెచ్‌వీ రెడ్డి, కాపా శివాజీ, అశోక్, కాంతారావు పాల్గొన్నారు.

కల్యాణానికి సర్వం సిద్ధం..

పర్ణశాలకు భక్తుల తాకిడి

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీసీతారాముల కల్యాణానికి అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. గురువారం జరగనున్న రాముడి కల్యాణానికి పర్ణశాల దేవస్థానం అధికారులు, పంచాయతీ అధికారులు సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కల్యాణం జరిగే మండపంతో పాటు ఆలయ ప్రాంగణం అంతా సుందరంగా తీర్చిదిద్దారు. కల్యాణానికి ముందే భక్తులు భారీగా పర్ణశాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పర్ణశాల గ్రామంలో రెవెన్యూ, పంచాయతీ, పోలీస్, దేవస్థానం అధికారులు పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఈ నెల 31వ తేదీన పర్ణశాలకు తెలంగాణ గవర్నర్ తమిళిసై, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ రానుండటంతో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

జర భద్రం..

బూర్గంపాడు: భద్రాద్రి రాములోరి కల్యాణానికి వచ్చే భక్తులు భద్రంగా ఉండాలి. కల్యాణాన్ని వీక్షించేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు గోదావరిలో స్నానాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి. ప్రస్తుతం గోదావరిలో నీళ్లు తక్కువగా ఉన్నాయని లోపలికి వెళితే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. గోదావరిలో సుడిగుండాలు, ఇసుక కోతతో ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారనున్నాయి. గోదావరిలోని బండరాళ్ల పక్కన కోతకు గురై లోతైన గోతులుంటాయి. వరదల సమయంలో కంటే గోదావరిలో నీరు బాగా తక్కువగా ఉన్నప్పుడే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భక్తులు, వారితో పాటుగా వచ్చే పిల్లలు సరదాగా నీళ్లలో ఆడుకుంటూ లోతుకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు చాలా ఉన్నాయి. కల్యాణానికి వచ్చిన భక్తులు ముఖ్యంగా పిల్లలను నీళ్లలోకి దిగనీయకపోవటమే ఉత్తమం. నాలుగేళ్ల కిందట కల్యాణానికి వచ్చి స్థానికంగా ఉన్న బంధువులతో కలిసి గోదావరిలో దిగి నలుగురు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఐదేళ్ల కిందట విజయవాడకు చెందిన ఇద్దరు యువకులు కల్యాణానికి వచ్చి గోదావరిలోని వాటర్‌ట్యాంక్ సమీపంలో నీటిలోకి దిగి ప్రాణాలు పోగొట్టుకున్నారు. బ్రిడ్జి సమీపంలో రాళ్ల గుట్టలు, లోతైన గుంతలు, సుడిగుండాలున్నాయి. అటువైపుగా వెళ్లకుండా ఉంటే ఉత్తమం. గోదావరిలో మోకాళ్ల లోతు నీళ్లలోనే స్నానాలు చేయటం మంచిది.



ముస్తాబైన ఆలయ ప్రాంగణం

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

దుమ్ముగూడెం: 2022–23 ఇంటర్ సార్వత్రిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పరీక్షలకు డిపార్ట్‌మెంట్ అధికారిగా గరుడాచలం, చీఫ్ సూపరింటెండెంట్ అధికారిగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు వ్యవహరించారు. మొదటి సంవత్సరం 273 మంది విద్యార్థులకు గాను 250 మంది హాజరవగా 23 మంది గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం 216 మంది విద్యార్థులకు గాను 203 మంది విద్యార్థులు హాజరుకాగా 13 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో స్నేహితులను వీడిపోతున్నందుకు పలువురు కంటతడి పెట్టారు.



పరీక్షలు ముగిసిన ఆనందంలో విద్యార్థులు

మున్సిపాలిటీలో స్వచ్ఛ మహోత్సవ్



ర్యాలీని ప్రారంభిస్తున్న అధికారులు

మణుగూరుటౌన్: మణుగూరు మున్సిపాలిటీలో బుధవారం స్వచ్ఛమహోత్సవ్ మార్షల్ మార్చ్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రతి వార్డులో స్వచ్ఛ మహోత్సవ్ నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ ఉద్యోగులు దుబాస్, నాజర్, లయన్స్‌క్లబ్ సభ్యులు గంటా రమేశ్, వెంకటేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

జీఎం కార్యాలయంలో ఆడిట్ సమావేశం

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియాలోని జీఎం కార్యాలయంలో బుధవారం ఏరియా ఆడిట్ సమావేశం నిర్వహించారు. అధ్యక్షత వహించిన ఏరియా జీఎం దుర్గం రాంచందర్ మాట్లాడారు. మణుగూరు ఏరియాలో ఆడిట్ ప్రక్రియ సకాలంలో ముగించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం డీజీఎం ఇంటర్నల్ ఆడిట్ ఈ భీభత్స మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటరమణ, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీపతిగౌడ్, వీరభద్రుడు, రవీందర్, సురేశ్, వెంకట్రావు, రమేశ్, శేషగిరిరావు, పర్వేజ్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీఎం దుర్గం రాంచందర్

చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

అన్నపురెడ్డిపల్లి: చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎర్రగుంట పీహెచ్‌సీ వైద్యురాలు తన్మయి అన్నారు. మండలంలోని మర్రిగూడెం గ్రామంలో బుధవారం జరిగిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గర్భిణులు, చిన్నారుల పోషకాహారం, చిరుధాన్యాల ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో గోపాల్‌రావు, నాగేశ్వరరావు, గంగాజలం, లక్ష్మి, రమాదేవి, నర్సమ్మ, రాధ, కుమారి పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో రాణింపు

దుమ్ముగూడెం: మండలంలోని లచ్చిగూడెం గ్రామంలోని నాగన్నగుంపు ఎంపీపీఎస్‌కు చెందిన ఉపాధ్యాయుడు భద్రయ్య జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలో రాణించి తృతీయ బహుమతి అందుకున్నారు. మహారాష్ట్రలోని పుణెలో జరుగుతున్న సివిల్ సర్వీసెస్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలో లాంగ్ జంప్ కేటగిరీలో అవార్డు సాధించారు.

పోషకాహారంపై సదస్సు

దుమ్ముగూడెం: పర్ణశాల రామాలయంలో ఐసీడీఎస్ సీడీపీఓ సలోమి ఆధ్వర్యంలో చిరుధాన్యాల పోషకాహారంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాశన నిర్వహించారు. కార్యక్రమంలో తెల్లం సీతమ్మ, రేసు లక్ష్మి, తెల్లం వరలక్ష్మి, లెనీనా, చంద్రకళ, కల్లూరి ధనలక్ష్మి, జి.ధనలక్ష్మి, షహనా సుల్తానా, సావిత్రి, మణి పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావం

మణుగూరుటౌన్/మణుగూరురూరల్: మండలంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. దొడ్డి కృష్ణ, బచ్చల భారతి, మడి శాంత, మద్దెల భద్రయ్య, మల్లిడి లోకేశ్వరరావు, యలమాటి పూర్ణచందర్‌రావు, జువాజీ కృష్ణ, వెంకటనర్సయ్య, పాల్వాయి సుధాకర్, ఎస్.రామారావు, సోమేశ్‌కుమార్, నున్నా వెంకయ్య పాల్గొన్నారు.

ములకలపల్లిలో..

ములకలపల్లి: ములకలపల్లిలో టీడీపీ ఆవిర్భావ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తాటి రాజమ్మ, తేళ్ల చెన్నయ్య, తాటి తులసి, చల్లా వెంకటేశ్వర్లు, అద్దంకి నాగేశ్వరరావు, గంగిశెట్టి సత్యం, సుదర్శన్, బుచ్చిబాబు, వెంకటేశ్, ప్రదీప్ పాల్గొన్నారు.

అశ్వాపురంలో..

అశ్వాపురం: టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం తుక్కాని ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గంగాభవాని, కొర్రపాటి వీరసింహ, కూరపాటి చలపతిరావు, కందుల వీరయ్య, సాయిన్ని సంపత్, టీడీపీ వాసు, నర్సింహానాయక్, బెజ్జంకి రవి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, సాయినాథ్, రవి తదితరులు పాల్గొన్నారు.

గుండాలలో.. గుండాల: టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో తోలెం సాంబయ్య, ఇల్లందుల అప్పారావు, నర్సింహులు, మధు, యాకయ్య, మల్లయ్య, రమేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న డాక్టర్ ప్రసాద్



మాట్లాడుతున్న ఎంఈఓ కృష్ణయ్య

చండ్రుగొండ: చిరుప్రాయంలో అల్లరి ఉండాలని అల్లరే జీవితం కాకూడదని, క్రమశిక్షణతో మెలిగితేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సామాజికవేత్త డాక్టర్ సీఏ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పెద్దలు, ఉపాధ్యాయుల పట్ల మెలగాల్సిన తీరుతెన్నులను వివరించారు. అనంతరం సభలో జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, పాఠశాల హెచ్ఎం ఉండేటి ఆనంద్‌కుమార్, ఎంఈఓ సత్తెనపల్లి సత్యనారాయణ మాట్లాడారు. రెడ్డి శ్రీనివాసరెడ్డి, మంజుశ్రీ, ఆదిలక్ష్మి, నర్సింహారావు, వాజీద్, హాషం, కై సర్‌బేగం, స్వరూప, మహేశ్వరి పాల్గొన్నారు.

ఏజెన్సీ నుంచి ఉన్నతస్థాయికి ఎదగాలి

గుండాల: ఏజెన్సీ ప్రాంతం నుంచి ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి ఎదగాలని ఎంఈఓ కృష్ణయ్య విద్యార్థులకు సూచించారు. స్థానిక హైస్కూల్‌లో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన

బూర్గంపాడు: కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై కుట్రపూరితంగా వేసిన అనర్హత వేటును ఎత్తివేయాలని కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. బూర్గంపాడు ప్రధాన కూడలిలో బుధవారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ప్రధాని మోదీ అవినీతి పాలనకు వ్యతిరేకంగా మాట్లాడినందుకు రాహుల్‌పై అనర్హత వేటు వేయటం అప్రజాస్వామికమని నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్‌ఖాన్, టీపీసీసీ సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డితోపాటు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బర్ల నాగమణి, మందా నాగరాజు, నయీమ్, పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, పోలుకొండ ప్రభాకర్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు